క్లుప్తంగా

నేడు గడప గడపకు..

చిత్తూరు కార్పొరేషన్: స్థానిక 38వ డివిజన్ మిట్టూరు–2లో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే నిర్వహించనున్నారని వినాయకస్వామి ఆలయంలో పూజలు చేసి 6.30 గంటలకు ప్రారంభిస్తారని ఎమ్మెల్యే కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. గడప గడపకు వెళ్లి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రజాసమస్యలు తెలుసుకుంటారని పేర్కొంది. ఈ కార్యక్రమానికి అధికారులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు తప్పక హాజరుకావాలని తెలిపింది.

రైతు భరోసా కేంద్రాల తనిఖీ



పొలంబడిలో మధుసూదన్‌రెడ్డి

పూతలపట్టు: మండలంలోని తేనేపల్లి, పి.కొత్తకోట రైతు భరోసా కేంద్రాలను డివిజనల్ వ్యవసాయశాఖాధికారి మధుసూదన్‌రెడ్డి తనిఖీ చేశారు. సోమవారం పొలంబడి కార్యక్రమంలో భాగంగా వరి పంటల సాగులో వివిధ దశలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ వ్యవసాయ సలహా మండలి సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం రైతుభరోసా కేంద్రాల్లోని రికార్డులను పరిశీలించారు. మండల వ్యవసాయశాఖాధికారి మధురవాణి, సర్పంచ్ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

వినాయకుని సేవలో..



వినాయకుని సన్నిధిలో శైలజాచరణ్‌రెడ్డి

కాణిపాకం(యాదమరి): కాణిపాక వరసిద్ధి వినాయకస్వామిని రాయలసీమ మహిళా శిశు సంక్షేమశాఖ రీజనల్ చైర్‌పర్సన్ శైలజాచరణ్ రెడ్డి దర్శించుకున్నారు. ఉదయం ఆమె స్వామివారి దర్శనార్థం విచ్చేయగా ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం ఆశీర్వాద మండపంలో వేదపండితులచే ఆశీర్వచనం అందించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా ద్రౌపదీదేవి కల్యాణోత్సవం

బంగారుపాళెం: మండలంలోని మిట్టపల్లెలో సోమవారం ద్రౌపదీదేవి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. మహాభారతం కార్యక్రమంలో భాగంగా ధర్మరాజుల ఆలయంలో ఉదయం ద్రౌపదీ సమేత ధర్మరాజులు, భీమ, అర్జున, నకుల, సహదేవ స్వామి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని వీక్షించారు.

సురక్షిత ప్రసవాలే లక్ష్యం



గర్భిణిని పరీక్షిస్తున్న వైద్యాధికారి పూర్ణలత

ఐరాల: మాతా, శిశు మరణాలను తగ్గించేలా సురక్షిత ప్రసవాలే లక్ష్యంగా వైద్యసేవలు అందిస్తున్నట్లు స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి పూర్ణలత తెలిపారు. సోమవారం పీహెచ్‌సీలో పీఎం సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పీహెచ్‌ఎన్ జీవకళ, ఎంఎల్‌హెచ్‌పీ అరుణ, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్యపరీక్షలు



గర్భిణులతో మాట్లాడుతున్న డాక్టర్ ప్రవీణ

పూతలపట్టు: స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సోమవారం డాక్టర్ ప్రవీణ గర్భిణులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ప్రతినెలా 9, 10వ తేదీల్లో ప్రత్యేకంగా గర్భిణులకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నట్లు ప్రవీణ తెలిపారు.

ప్రతినెలా చికిత్స చేసుకోవాలి

యాదమరి: గర్భిణులు ప్రతినెలా 9,10 తేదీల్లో తప్పనిసరిగా చికిత్స చేసుకోవాలని వైద్యులు అనిల్‌కుమార్ నాయక్, సురేఖ కోరారు. సోమవారం యాదమరి ప్రభుత్వాస్పత్రిలో గర్భిణులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. సీహెచ్‌ఓ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

రక్షణ కల్పించాలి

చిత్తూరు రూరల్: భూమి ఆక్రమణ విషయంలో పోలీసులు జోక్యం చేసుకుంటున్నారని, వారి నుంచి రక్షణ కల్పించాలని బంగారుపాళ్యం మండలం ఎద్దులవారిపల్లికి చెందిన గోపిప్రసాద్‌రెడ్డి ఆరోపించాడు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో సోమవారం విలేకరులతో మాట్లాడారు. 1999లో మా భూమిని వేరే వ్యక్తుల పేరుతో అక్రమంగా మార్పు చేశారని తెలిపాడు. అప్పటి తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశామన్నాడు. పోలీసుల ఏకపక్ష్యంగా వ్యవహరిస్తూ బెదిరిస్తున్నారని, వారి నుంచి రక్షణ కల్పించాలని ఆరోపించాడు.

విని'యోగం' ఎన్నటికో?

- పట్టించుకోని అధికార యంత్రాంగం
- పిచ్చిమొక్కలతో నిండిన ఆర్టీసీ బస్టాండ్
- అలంకారప్రాయంగా మారిన వైనం



బంగారుపాళెంలో నిరుపయోగంగా ఆర్టీసీ బస్టాండ్

బంగారుపాళెం: పేరుకే బస్టాండ్..అక్కడికి ఒక్క బస్సూ రాదు, పోదు. మండల కేంద్రమైన బంగారుపాళెంలో ఆర్టీసీ బస్టాండ్ రూపురేఖలు వెక్కిరిస్తున్నాయి. అధికారుల వైఖరిని ప్రశ్నిస్తున్నాయి. ఆర్టీసీ బస్టాండ్ ఆధునికీకరణకు ఆమడదూరంలో ఉంది. ఫలితంగా ప్రయాణికులకు ఇక్కట్లు తప్పడం లేదు. బస్సుల కోసం గంటల తరబడి రోడ్ల పక్కనే పడిగాపులు పడాల్సి వస్తోంది. గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యంతో ఈ బస్టాండ్ నిరుపయోగంగా మారింది. 1996లో బంగారుపాళెంలో పోలీస్‌స్టేషన్ పక్కన ఏపీఎస్ఆర్టీసీ రూ.20 లక్షలతో అన్ని హంగులతో ఈ బస్టాండ్‌ను నిర్మించింది. ప్రయాణికుల సౌకర్యార్థం మంచినీటి కొళాయి, మరుగుదొడ్ల సౌకర్యాలు కల్పించారు. బస్టాండ్ నిర్మించినప్పటి నుంచి నేటి వరకు వినియోగంలోకి రాకపోవడం గమనార్హం. బస్టాండ్ ఆవరణలో పిచ్చిమొక్కలు దర్శనమిస్తున్నాయి. అయినా అధికారులు పట్టించుకోవడంలేదు. రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన బస్టాండ్ నిర్వహణ లోపంతో నిరుపయోగంగా మారింది.

రోడ్లపైనే పడిగాపులు...

ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని అన్ని డిపోల ఆర్టీసీ బస్సులు బంగారుపాళెం మీదుగా రాకపోకలు సాగిస్తుంటాయి. చెన్నై–బెంగళూరు నగరాల్లో ప్రైవేటు కంపెనీలలో పనిచేసే ఉద్యోగులు మండలం నుంచి పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారు. పలమనేరు, చిత్తూరు పట్టణాలకు వెళ్లి చదువుకునే విద్యార్థులు ప్రతిరోజూ ప్రయాణాలు సాగిస్తుంటారు. ప్రయాణికులు ఎండ అయినా, వానైనా రోడ్లపైనే బస్సుల కోసం వేచి చూడాల్సి వస్తోంది. ఇక వర్షం వస్తే ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. విద్యార్థులు, ప్రజలు బస్సుల కోసం ఎక్కడ నిలబడాలో తెలియని పరిస్థితి. ఒక్కసారిగా విద్యార్థులు బస్సుల కోసం రోడ్లపై పరుగులు తీస్తుండడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. అంతే కాకుండా బంగారుపాళెంకు సమీపంలో బైపాస్ రోడ్డు ఉండడంతో రాత్రి వేళ్లలో నానా తంటాలు పడాల్సి వస్తోంది. రాత్రి సమయంలో బంగారుపాళెంలోని ఆర్టీసీ బస్సులు పెద్దగా రాకపోవడం బైపాస్ రోడ్డు మీదుగా వెళ్తుండడంతో అవస్థలు పడాల్సివస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్టాండ్‌ను వినియోగంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని ప్రయాణికులు అంటున్నారు.

వినియోగంలోకి తీసుకురావాలి

రూ.లక్షలు ఖర్చుపెట్టి బస్టాండ్ నిర్మించారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ బస్టాండ్ నిరుపయోగంగా మారింది. ప్రయాణికులు దూర ప్రాంతాలకు వెళ్లాలంటే రోడ్లపైనే పడిగాపులు కాస్తున్నారు. బస్టాండ్ వినియోగంలో లేక కంపుకొడుతోంది.

–శాంతమూర్తి, బంగారుపాళెం

నిరీక్షణ తప్పడం లేదు

బస్టాండ్ వినియోగంలో లేకపోవడంతో బస్సుల కోసం జాతీయ రహదారి పక్కన గంటల కొద్దీ నిరీక్షించాల్సి వస్తోంది. ఎండకు, వానకు తడుస్తూ ఎదురుచూస్తున్నాం. రాత్రి సమయంలో మరీ ఇబ్బందులు పడుతున్నాం, రహదారి పక్కన కనీసం ఆర్టీసీ అధికారులు ప్రయాణికుల కోసం షెల్టర్లు ఏర్పాటు చేయాలి.

–గంగాభవాని, ప్రయాణికురాలు, కుప్పం

మూడు నెలల్లో సమస్యల పరిష్కారం



సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

- ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

చిత్తూరు కార్పొరేషన్: మూడు నెలల్లో ప్రజాసమస్యలు దశల వారీగా పరిష్కారమవుతాయని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. సోమవారం స్థానిక 28వ డివిజన్ షావుకారుపేటలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను లబ్ధిని వివరించి బుక్‌లెట్లు అందజేశారు. మే నెలలోపు నగరంలో గడగ పడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తవుతుందన్నారు. అనంతరం డివిజన్ల వారీగా ఉన్న సమస్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించనున్నట్లు పేర్కొన్నారు. ఏ ప్రాంతంలో ఏ సమస్యలు ఉన్నాయో నమోదు చేసుకున్నామన్నారు. వాటిని ప్రాధాన్యతా క్రమంలో పూర్తిచేస్తామన్నారు. ముఖ్యంగా కాలువలు, రోడ్డు, వీధి దీపాలు, శానిటేషన్, తాగునీరు సమస్యలను అత్యవసరపనుల కింద పరిష్కరిస్తామని తెలిపారు. డివిజన్ అభివృద్ధికి ప్రభుత్వం రూ.20 లక్షలు కేటాయించిందని ఈ నిధులతో పనులు చేస్తామన్నారు. డివిజన్‌లో ఆకతాయిల అల్లర్లు ఎక్కువగా ఉన్నాయని పెట్రోలింగ్ పెంచాలని స్థానికులు కోరారు. కొన్ని ప్రాంతాల్లో సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కమిషనర్ అరుణ, చుడా చైర్మన్ పురుషోత్తంరెడ్డి, ,మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ జ్ఞానజగదీష్, ఏఎంసీ చైర్మన్ రాహుల్‌రెడ్డి, కార్పొరేటర్ ప్రభావతి, డివిజన్ నాయకులు సంతోష్, నాయకులు రాజా, శేఖర్ పాల్గొన్నారు.



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆరణి

రోడ్డు పనులు ప్రారంభం

స్థానిక దొడ్డిపల్లెలో రోడ్డు పనులను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సోమవారం ప్రారంభించారు. గతంలో ఉన్న భూసమస్యను పరిష్కరించడతో ప్రస్తుతం రోడ్డు పనులు ప్రారంభమయ్యాయని ఆర్అండ్‌బీ డీఈ దస్తగిరి తెలిపారు. వంద 100 మీటర్లను రూ.20 లక్షల వ్యయంతో నిర్మిస్తున్నామని తెలిపారు. ఆర్అండ్‌బీ ఎస్ఈ దేవానందం, ఈఈ స్టానీ జోన్స్ పాల్గొన్నారు.

ప్రతి ఇంట్లో నవరత్నాల వెలుగులు



దొమ్మరపాళెంలో చిన్నారి ఆరోగ్యం గురించి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఎంఎస్ బాబు

- పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్.బాబు

తవణంపల్లె: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న నవరత్నాలతో ప్రతి ఇంట్లో వెలుగులు నిండాయని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్.బాబు అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన మండలంలోని జొన్నగురకల, చెంగనపల్లె, దొమ్మరపాళ్యం, నీలంపల్లె దళితవాడ జొన్నగురకల దళితవాడ గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరించి బుక్‌లెట్లు అందజేశారు. సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. పలు సమస్యలను గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా దొమ్మరగుడిసెలో ఓ చిన్నారి అనారోగ్యంతో బాధపడుతోందని ఎమ్మెల్యేకు మొరపెట్టుకోగా సీఎంసీలో వైద్యం చేయిస్తామన్నారు. ఎంపీడీఓ హరిప్రసాద్‌రెడ్డి, తహసీల్దార్ సుశీలమ్మ, భూ రీసర్వే డీటీ వెంకటరమణ, ఏఈ గురువారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఈశ్వర్, హౌసింగ్ ఏఈ శ్రీధర్, ఏఓ ప్రవీణ్, ఏపీఎం రవి, విద్యుత్ శాఖ ఏడీఈ సుబ్రమణ్యం, అరగొండ ఏఈ కిషోర్, మండల సచివాలయ కన్వీనర్ హరికృష్ణారెడ్డి, మండల పార్టీ కన్వీనర్ సిద్ధంపల్లె హరిరెడ్డి, వైస్ ఎంపీపీ పట్నం ప్రతాప్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం నియోజకవర్గ ప్రెసిడెంట్ ఉమామహేశ్వర రెడ్డి, మండల సర్పంచ్ సంఘం అధ్యక్షుడు సరితారెడ్డి, నేతలు కిషోర్ రెడ్డి, సురేష్‌బాబురెడ్డి, పరమేశ్వరరెడ్డి, పెద బాబురెడ్డి, జొన్నగురకల ప్రతాప్‌రెడ్డి, మధుకుమార్, డేవిడ్, రవిరెడ్డి, కుమార్, పూర్ణచంద్రారెడ్డి, రవిప్రసాద్,

నేడు ఎగువ తడకర పంచాయతీలో గడప గడపకు..

మంగళవారం ఎగువ తడకర పంచాయతీలో ఉదయం 6.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీఓ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వడదెబ్బపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న బాబు

బంగారుపాళెం: స్థానిక వైద్యవిధానపరిషత్ ఆస్పత్రిలో సోమవారం గర్భిణులు, బాలింతలకు వడదెబ్బపై అవగాహన కల్పించారు. ఐసీటీసీ సెంటర్‌లో కౌన్సిలర్ బాబు బాలింతలు, గర్భిణులకు వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు రాకూడదని సూచించారు. ఎండ సమయంలో బయటకు వచ్చేటప్పుడు తప్పనిసరిగా గొడుగు, తలకు ఎండ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మంచినీరు ఎక్కువగా తాగాలన్నారు. వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆస్పత్రులకు వెళ్లి చికిత్స పొందాలని సూచించారు.

కంటి ఆపరేషన్లకు 25 మంది ఎంపిక

బంగారుపాళెం: మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరంలో 25 మంది ఆపరేషన్లకు ఎంపికైనట్లు నిర్వాహకుడు మురళీకృష్ణ తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో మిషన్ ఫర్ విజన్ ట్రస్ట్, చెన్నై శంకర్ నేత్రాలయ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. కంటి వైద్య శిబిరానికి విచ్చేసిన 40 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. అందులో 25 మందికి ఆపరేషన్లు అవసరమని గుర్తించినట్లు తెలిపారు. ఎంపికైన వారిని చెన్నైకి తరలించి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించి, మందులు, కంటి అద్దాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

స్పందన సమస్యలపై ప్రత్యేక దృష్టి



తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని ఇస్తున్న అర్జీదారులు

బంగారుపాళెం: స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చే సమస్యల పరిష్కారానికి సిబ్బంది కృషిచేయాలని తహసీల్దార్ బెన్నురాజ్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు వెల్లువెత్తాయి. తుంబకుప్పం గ్రామస్తులు శ్మశాన స్థలాన్ని సర్వేచేయాలంటూ వినతిపత్రాన్ని అందజేశారు. అదేవిధంగా పొలాలకు, గామాల్లో నెలకున్న దారి సమస్యలు పరిష్కరించాలని పలువురు గ్రామస్తులు అర్జీలు సమర్పించారు. ఆన్‌లైన్‌లో భూమికి సంబంధించిన వివరాలు నమోదుకాలేదని, ఇంటి స్థలాల సమస్యను పరిష్కరించాని వినతులు అందజేశారు. సమస్యలపై స్పందించిన తహసీల్దార్ వీఆర్ఓల ద్వారా విచారణ చేపట్టి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

వేసవిలో కోతలు లేకుండా సరఫరా



అధికారులతో సమీక్షిస్తున్న ఈఈ పద్మనాభపిళ్లై

చిత్తూరు కార్పొరేషన్: వేసవిలో విద్యుత్ కోతలు లేకుండా సరఫరా ఇవ్వాలని ట్రాన్స్‌కో చిత్తూరు అర్బన్ డివిజన్ ఈఈ పద్మనాభపిళ్లై తెలిపారు. సోమవారం డీఈ, ఏఈఈ, సబ్‌ఇంజినీర్లతో నిర్వహించిన సమీక్షలో మాట్లాడారు. మెరుగైన సరఫరా ఇవ్వాలని సీఎండీ ఆదేశాలు జారీ చేశారన్నారు. సకాలంలో చెట్లకొమ్మలు తొలగిస్తుండాలన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు మరమ్మతు అయితే అప్పటికప్పుడు మార్పుచేయాలన్నారు. ఫీడర్ల వారీగా లోడ్‌ను పర్యవేక్షిస్తుండాలని తెలిపారు. లైన్ ఇన్‌స్పెక్టర్లు, లైన్‌మన్లు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రతినెలా వందశాతం విద్యుత్ బిల్లుల వసూలుకు కృషి చేయాలన్నారు. అదనపులోడ్ క్రమబద్ధీకరణ వేగవంతం చేయాలని పేర్కొన్నారు. సకాలంలో వ్యవసాయ సర్వీసులు విడుదల చేయాలన్నారు. వేసవిలో నిరంతరం సరఫరా అందించాలని అందుకు తగినట్లు ప్రణాళికలు రూపొందించుకుని పనిచేయాలన్నారు. కార్యక్రమంలో డీఈఈలు శేషాద్రి, జ్ఞానేశ్వర్, ఏఈఈలు పాల్గొన్నారు.

గోవిందరెడ్డిపల్లెలో ఫ్యామిలీ డాక్టర్

ఐరాల: మండలంలోని గోవిందరెడ్డిపల్లెలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి అరవింద్ 104 వైద్య శిబిరంలో 80 మందికి వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మంచానికే పరిమితమైన రోగుల ఇళ్లకు వెళ్లి వైద్య పరీక్షలు చేశారు. ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు వైద్యపరీక్షలు చేశారు. హెల్త్ సూపర్‌వైజర్ శంకరమ్మ పాల్గొన్నారు.

సకాలంలో స్పందన వినతులు పరిష్కరించాలి



అర్జీల స్వీకరణలో కమిషనర్ అరుణ

చిత్తూరు అర్బన్: స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి అందే వినతులను సకాలంలో విచారించి పరిష్కరించాలని నగర కమిషనర్ జె అరుణ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా గతవారం అందిన వినతులు పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు. స్పందన కార్యక్రమంలో అందే వినతులపై సంబంధిత శాఖాధిపతులు క్షేత్రస్థాయికి వెళ్లి విచారించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. సోమవారం నాటి స్పందన కార్యక్రమంలో ఇంజినీరింగ్–2, ప్రజారోగ్య విభాగం–2, రెవెన్యూ–2, మెప్మా–1 చొప్పున మొత్తం 7 వినతులు అందాయి. సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంఈ ధనలక్ష్మి పాల్గొన్నారు.

వైఎస్సార్ కంటివెలుగుకు విశేష స్పందన



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

గుడిపాల: వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. సోమవారం వసంతాపురం వైఎస్సార్ క్లినిక్‌లో వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ సుకన్య, ఆప్తమాలజిస్ట్ మంజువాణి అరవై సంవత్సరాలు పైబడిన వారికి కంటి పరీక్షలు నిర్వహించారు. 58 మందికి కంటి పరీక్షలు చేయగా ఐదుగురిని ఆపరేషన్‌కు ఎంపిక చేశారు. మిగిలిన 45 మందికి కంటి అద్దాలను ఉచితంగా ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. సీహెచ్‌ఓ నరసింహమూర్తి, సిబ్బంది ఉమామహేశ్వరి, జబసెల్వి, సుజిమ, స్వప్న పాల్గొన్నారు.

డీకేటీ భూమి అప్పగించండి

యాదమరి: డీకేటీ భూమి మాకు అప్పగిస్తే అందులో అంగన్‌వాడీ, వీఓ భవనాలు పంచాయతీ తరపున నిర్మించుకుంటాం అని పెరియంబాడి గ్రామస్తులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. సోమవారం గ్రామస్తులు తహసీల్దార్‌తో మాట్లాడుతూ పెరియంబాడి గ్రామంలో సర్వే నెంబర్ 77–7లో 0.29 సెంటు డీకేటీ భూమి ఉంది. ఈ భూమిని 1967లో ఒక వ్యక్తి తన పేరుపైన ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుని వేరే వారికి విక్రయించారని, కానీ డీకేటీ భూములు క్రయ విక్రయాలు చేయకూడదని ఆ భూమిని స్వాధీనం చేసుకుని మాకు అప్పగించాలని కోరారు.

కలెక్టర్‌ను కలిసిన అధికారులు



పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎస్పీ రిశాంత్‌రెడ్డి



పుష్పగుచ్ఛం ఇస్తున్న జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి



వీఆర్ఓ సంఘం జిల్లా అధ్యక్షుడు బాలాజిరెడ్డి

చిత్తూరు కలెక్టరేట్: నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సగిలి షన్‌మోహన్‌ను సోమవారం పలువురు అధికారులు, పలు సంఘాల నాయకులు కలిశారు. మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి పలువురు అధికారులు పరిచయం చేసుకున్నారు. ఎస్పీ రిశాంత్‌రెడ్డి, జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి, వీఆర్ఓ అసోషియేషన్ జిల్లా అధ్యక్షుడు బాలాజిరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ముకుంద, దొరస్వామి, శరత్‌కుమార్ కలెక్టర్‌ను కలిశారు.

జగనన్నను మళ్లీ గెలిపించుకుందాం



ఐరాల: జగనన్నే మా భవిష్యత్తులో నేతలు,



అరగొండలో పోస్టర్లు పంపిణీ చేస్తున్న నేతలు



గుడిపాలలో..



జంబువారిపల్లెలో,



తాళంబేడులో స్టిక్కర్ అంటిస్తున్న నేతలు



పూతలపట్టు: కరపత్రాలు అందజేస్తున్న నేతలు



కమ్మపల్లెలో కరపత్రాల పంపిణీ



కండిగ ముస్లింవాడలో..

ఐరాల: ప్రజారంజక పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని వచ్చే ఎన్నికల్లో మళ్లీ గెలిపించుకుందామని ఆపార్టీ మండల కన్వీనర్ బుజ్జిరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పుత్రమద్దిలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. మండల సచివాలయ అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, గృహసారథులతో కలిసి ఇంటింటికి గత టీడీపీ ప్రభుత్వంలో ప్రజలు పడిన ఇబ్బందులను గుర్తు చేశారు. అలాగే వైఎస్సార్‌సీపీ పాలనలో చేకూరిన లబ్ధిని వివరించారు.

జగనన్నే మా భవిష్యత్తు పోస్టర్ల పంపిణీ..

తవణంపల్లె: మండలంలోని అరగొండలో జగనన్నే మా భవిష్యత్తు పోస్టర్లను సోమవారం వైఎస్సార్‌సీపీ నేతలు పంపిణీ చేశారు. అరగొండలో నేతలు ఇంటింటికి వెళ్లి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలకు చేకూరిన లబ్ధి, చంద్రబాబు పాలనలో ప్రజలకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. మండల సచివాలయ కన్వీనర్ హరికృష్ణారెడ్డి, మండల పార్టీ కన్వీనర్ సిద్ధంపల్లె హరిరెడ్డి, నేతలు మాజీ సర్పంచ్ రాజేశ్వరమ్మ, పరమేశ్వరరెడ్డి, కిషోర్ రెడ్డి, ప్రశాంతకుమార్, మధుకుమార్, సంధీప్‌రెడ్డి, పార్థసారథిరెడ్డి పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్తుకు విశేష స్పందన

గుడిపాల: చిత్తపార, బందపల్లె పంచాయతీల్లో జరిగిన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. వైఎస్సార్‌సీపీ నేతలు గత తెలుగుదేశం ప్రభుత్వ పాలన, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలకు వివరిస్తూ గృహాలను సందర్శించారు. గృహయజమానుల అనుమతితో మా నమ్మకం నువ్వే జగన్ అనే స్టిక్కర్లను ఇళ్లకు అతికించారు.

జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి

బంగారుపాళెం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి అని సింగిల్ విండో చైర్మన్ దత్తాత్రేయరెడ్డి, జెడ్పీటీసీ సోమశేఖర్ అన్నారు. కీరమంద, కూర్మాయి పల్లె, మొగిలి, మొగిలివారిపల్లె, జంబువారిపల్లె గ్రామ సచివాలయాల పరిధిలో సోమవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

చిత్తూరు రూరల్‌లో..

చిత్తూరు రూరల్: తాళంబేడు పంచాయతీలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ అమర్‌నాథ్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు సంపత్, ధర్మారెడ్డి పాల్గొన్నారు.

ప్రజల మద్దతు వైఎస్సార్‌సీపీకే..

పూతలపట్టు: మండలంలోని ప్రజల మద్దతు వైఎస్సార్‌సీపీకేనని మండల సచివాలయ కన్వీనర్ సుధాకర్ రెడ్డి అన్నారు. సోమవారం వావిల్‌తోట, వేనూతనపల్లి, కొత్తూరు, వేపనపల్లి పంచాయతీలలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి, కరపత్రాన్ని అందజేశారు. అనంతరం జగనన్నే మా నమ్మకం స్టిక్కర్లను వారి అనుమతితో తలుపులకు అంటించారు. మండల కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, వైస్ ఎంపీపీ మురళి, ద్వారకనాథరెడ్డి, ఎంఎస్ మణి, ప్రవీణ్ పాల్గొన్నారు.

యాదమరిలో..

యాదమరి: మండలంలోని 12కమ్మపల్లెలో సర్పంచ్ కోటి, 14కండిగ ముస్లింవాడలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ సభ్యులు కబీర్‌బాషా జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో పాల్గొన్నారు.